ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.07.05.2024 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లో ఉగ్రవాద స్థావరాల ధ్వంసమే లక్ష్యంగా భారత సాయుధ దళాలు నిన్న అర్ధరాత్రి ఆపరేషన్ సిందూర్ ద్వారా వైమానిక దాడులు జరిపాయి.
2. పాకిస్తాన్ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రాజస్థాన్లో భారత వైమానిక దళం ఈరోజు, రేపు భారీ సైనిక విన్యాసాలు జరపనుంది.
3. పాకిస్తాన్ పై భారత వైమానిక దాడుల నేపథ్యంలో ఇరు దేశాలు సంయమనం పాటించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోరారు.
4. ఐపిఎల్ క్రికెట్ లో ఈరోజు కోల్ కతాలో జరిగే మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడుతుంది.

--------------------------

**INDIA-OPERATION SINDOOR**

పాకిస్తాన్ లోనూ, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోను ఉగ్రవాద స్థావరాల ధ్వంసమే లక్ష్యంగా భారత సాయుధ దళాలు నిన్న అర్ధరాత్రి ఆపరేషన్ సిందూర్ ద్వారా వైమానిక దాడులు ప్రారంభించాయి. మొత్తం 9 చోట్ల ఈ దాడులు నిర్వహించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. తాము తీసుకున్న చర్యలు ప్రత్యేకమైన

లక్ష్యాలను నిర్దేశించుకుని సరైన మోతాదులో, మరింత తీవ్రమైన ఘర్షణకు దారి తీయకుండా ఉండే విధంగా ఈ దాడులు జరిపినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. పాకిస్తాన్ కు చెందిన సైనిక వ్యవస్థలపై ఎటువంటి దాడులు జరగలేదని స్పష్టం చేస్తూ లక్ష్యాలను ఎంపిక చేసుకోవడంలోనూ, ఈ దాడులు జరపడంలోనూ భారత్ చెప్పుకోదగ్గ సంయమనం పాటించిందని చెప్పింది. పెహల్గాం ఉగ్రవాద దాడిలో 25 మంది భారతీయులు ఒక నేపాలి పౌరుడిని ఉగ్రవాదులు హతమార్చినందుకు దండనగా ఈ చర్యలు తీసుకున్నామని ఈ హత్యా దాడి జరిపిన వారిని జవాబుదారీగా నిలబెడతామని సాయుధ దళాలు చేసిన ప్రతిజ్ఞకు ఇది ఆచరణాత్మకమైన రూపమని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

**NSD**

-------------------------

**REV - OP SINDOOR**

పాకిస్తాన్లో ఉగ్రవాద స్థావరాలపై నిన్న రాత్రి భారత సాయుధ దళాలు జరిపిన ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య 25 నిమిషాల పాటు జరిగింది. పాకిస్థాన్లో, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో 9 ఉగ్రవాద స్థావరాలపై ఈ ఆపరేషన్ నిర్వహించారు. సియాల్ కోట్లో ని సర్జాల్ క్యాంప్, పాకిస్తాన్లో బహావాల్ పూర్ లో మెహమూనా జోయా, మర్కజ్ తైబా మురిడికే, మర్కజ్ సుభానల్ల అనే ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేశారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో సవాయినాలా, ముజఫరాబాద్ లోని సయ్యద్ నా బిలాల్, కోట్లి అబ్బాస్, కోట్లి గుల్ పూర్ ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం అయ్యాయి. భారత సైన్యం, వైమానిక దళం, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీలో సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో.... భారత

సైన్యానికి చెందిన కల్నల్ సోఫియా ఖురేషి, భారత వైమానిక దళానికి చెందిన వింగ్ కమాండర్ వ్యూమిక సింగ్, ఆపరేషన్ సిందూర్ తాలూకు వివరాలు తెలియజేశారు. పెహల్గాం ఉగ్రవాద దాడిలో మృతులు, బాధితులకు న్యాయం చేకూర్చేందుకు ఆపరేషన్ సిందూర్ చేపట్టామని వారు చెప్పారు. రాత్రి ఒంటిగంట ఐదు నిమిషాల నుంచి ఒంటి గంటన్నర వరకు 25 నిమిషాల పాటు ఈ దాడులు జరిగినట్లు వారు వెల్లడించారు.

గత మూడు దశాబ్దాలుగా పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నిర్మిస్తోందని, ఉగ్రవాదుల నియామకం, ఉగ్రవాద శిక్షణ మొదలైన వ్యవస్థలు పాకిస్తాన్లోనూ పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్లో వ్యాపించి ఉన్నాయని వారు తెలియజేశారు. సైనిక చర్య జరిపిన పద్ధతి, ధ్వంసం అయిన ఉగ్రవాద స్థావరాల వివరాలను, సైనిక, పౌర వ్యవస్థలకు ఎటువంటి నష్టం కలిగించకుండా జరిపిన ఆపరేషన్ గురించి వారు వివరించారు. భవిష్యత్తులో పాకిస్తాన్ తలపెట్టే ఎటువంటి దుష్ట కార్యానికైనా జవాబు ఇచ్చేందుకు భారత సాయుధ దళాలు పూర్తిగా సన్నద్ధంగా ఉన్నాయని కూడా సోఫియా ఖురేషి చెబుతూ...

**బైట్ Soundbite sofiya qureshi**

విశ్వసనీయమైన సమాచారం, సరిహద్దు ఆవల నుంచి ఉగ్రవాదంతో వారికి గల ప్రమేయం ఆధారంగా ఉగ్రవాద లక్ష్యాలను ఎంపిక చేశామని కల్నల్ సోఫియా ఖురేషి తెలియజేశారు. ఈ సందర్భంగా విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ...

**బైట్ Vikram misri**

కాగా రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే ఒక ఉగ్రవాద సంస్థ తానే ఈ దాడి జరిపించినట్లు ప్రకటించిందని, రెసిస్టెన్స్ ఫ్రంట్ కు లష్కరే తయ్యబాతో సంబంధం ఉందని ఆయన చెప్పారు.

**NSD**

-------------------------

**IAF- EXERCISE**

పాకిస్తాన్ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రాజస్థాన్లో భారత వైమానిక దళం ఈరోజు, రేపు భారీ సైనిక విన్యాసాలు జరపనుంది. రెఫెల్ సుఖోయ్ 30, జాగ్వర్ యుద్ధ విమానాల విన్యాస శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు భారత వైమానిక దళం తెలిపింది. ఇది ముందుగానే నిర్ణయించిన కార్యక్రమం అని చెప్పింది. ఈ మేరకు భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ నోటీస్ టు ఎయిర్ మెన్ సూచిక జారీ చేస్తూ ఈ మధ్యాహ్నం 3 గంటల 30 నిమి,ల నుంచి రేపు రాత్రి 9 గంటల 30 వరకు ఈ విన్యాసాలు కొనసాగుతాయని ఆ ప్రాంతంలో గగనతలంలో పరిమితులు అమల్లో ఉంటాయని తెలిపింది.

**NSD**

-------------------------

**TRUMP ON INDIA-PAKISTAN**

పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్ లో ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారత వైమానిక దళాలు దాడులు జరపడం పట్ల స్పందిస్తూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు త్వరలో ముగియాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

---------- బైట్ డొనాల్డ్ ట్రంప్ -----------

భారత పాకిస్తాన్ దేశాల మధ్య పరిస్థితిని తాము జాగ్రత్తగా గమనిస్తున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబీయో కూడా తెలియజేశారు. ఒక శాంతియుత పరిష్కారం కోసం అమెరికా అధ్యక్షుడు రెండు దేశాల నాయకత్వంతో సంభాషణలు జరుపుతూనే ఉంటారని ఆయన చెప్పారు.

**NSD**

**-------------------------**

**MOCK DRILL**

దేశంపై అనుకోని విధంగా శత్రు దాడులు జరిగితే పౌర రక్షణ సన్నద్ధతను అంచనా వేసేందుకు ఈరోజు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్ నిన్న రాష్ట్రాల్లో కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. పౌర రక్షణ డైరెక్టర్ జనరల్ జాతీయ విపత్తు స్పందన దళానికి చెందిన ఉన్నతాధికారులు ఇతర ఉన్నతాధికారులు ఢిల్లీలో ఈ సమావేశానికి హాజరయ్యారు. దేశంలో 244 గుర్తించిన పౌర రక్షణ జిల్లాల్లో ఈ కసరత్తు నిర్వహిస్తారు. కాగా అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లో, ఎన్సిసి క్యాడెట్ లను కూడా సిద్ధంగా ఉంచుతున్నారు. ncc డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ గురువీర్ పాల్ సింగ్ మాక్ డ్రిల్ గురించి ఆకాశవాణితో వివరిస్తూ ఈ క్యాడెట్ అత్యవసర పరిస్థితిలో సహాయ చర్యల గురించి సంబంధించిన కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

**NSD**

**-------------------------**

**FLIGHTS CANCELLED - OPERATION SINDOOR**

పాకిస్తాన్ లో ఉగ్రవాద శిబిరాలపై చేపట్టిన సైనిక చర్య ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో, అనేక దేశీయ విమానాలు రద్దు అయ్యాయి. జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, చండీగఢ్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను ఈ నెల 10వ తేదీ వరకు రద్దు చేసినట్లు ఒక ప్రకటనలో తెలియజేసింది.

**NSD**

**-------------------------**

## IPL CRICKET

ఐపిఎల్ క్రికెట్ లో ఈరోజు కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగే మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడుతుంది. సాయంత్రం ఏడున్నరకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది.

**NSD**

**-------------------------**

**SB DP-I 07.05.2025**

**REV - OP SINDOOR**

Operation Sindoor, conducted last night by the Indian Armed Forces, was of 25 minutes and nine terrorist sites in Pakistan and Pakistan Occupied Jammu and Kashmir were destroyed in this retaliatory action. The terrorist sites destroyed by the Indian Armed Forces were at Sarjal camp in Sialkot, Mehmoona Joya and Markaz Taiba Muridke and Markaz Subhanallah in Bahawalpur in Pakistan. In Pakistan-occupied Jammu and Kashmir, terrorist camps in Sawai Nala, and Syed Na Bilal in Muzaffarabad, Kotli Gulpur, Bimber and Kotli Abbas were destroyed.

In a joint press briefing of the Indian Army, Indian Air Force and the External Affairs Ministry in New Delhi, Colonel Sofia Qureshi of the Indian Army and Wing Commander Vyomika Singh of the Indian Air Force informed that Operation Sindoor was launched to give justice to the victims of the Pahalgam terrorist attack. They informed that it was conducted from 1:05 AM to 1:30 AM last night. They said for the last three decades,

Pakistan has been constructing terror infrastructure, which includes recruitment, indoctrination centres, training areas, and launch pads that are spread across Pakistan and Pakistan-Occupied Jammu and Kashmir. They gave details about the operation, including destroyed terrorist sites and how the operation was conducted successfully without targeting military and civilian installations. They said that the Indian Armed Forces are fully prepared to give a befitting reply to any Pakistan's misadventure in the future.

(S/B- Sofiya Qureshi and Vyomika Singh)

Highlighting the details of the terror camps and their involvement in terror activities against India, Colonel Sofiya Qureshi said, terror targets were chosen based on credible information and their involvement in cross-border terrorism.

Speaking on this occasion, Foreign Secretary Vikram Misri said the investigation into the Pahalgam terrorist attack has exposed the links of Pakistan with terrorists. He said, India's intelligence agencies monitoring terrorist activities have indicated that there could be more attacks on India. Referring to the Pahalgam terror attack, Mr Misri said this dastardly attack was intended to harm tourism in Jammu and Kashmir and provoke communal discord in Jammu and Kashmir and other parts of the country. Mr Misri highlighted that the Pahalgam incident was the most serious terror attack since the 2008 Mumbai attack, considering that the civilians were attacked.

(Byte - Vikram Misri)

Mr Misri said that a group called the Resistance Front has claimed responsibility for the Pahalgam attack, and this group is connected with Lashkar-e Taiba. He said, Pakistan links have been established in this attack. He said it was deemed essential that the perpetrators and planners of the Pahalgam attack be brought to justice.

(S/B- Vikram Misri)

Our correspondent reports that during the briefing, a detailed presentation with audio and video inputs was given to highlight the precision of the retaliatory action of the Indian Armed Forces and the links of targeted sites with the terror activities.

**<><><>Bhupendra/Diwaker/1150 HRS**

**SB DP-I 07.05.2025**

**FLIGHTS CANCELLED - OPERATION SINDOOR**

In the wake of Operation Sindoor, several domestic flights have been cancelled. In its advisory, AIR India informed that the flights to and from Jammu, Srinagar, Leh, Jodhpur, Amritsar, Bhuj, Jamnagar, Chandigarh and Rajkot have been cancelled till the 10th of this month. The decision was taken following a notification from the Aviation authorities on the closure of these airports. It said, the customers holding valid tickets for travel during this period will be offered a one-time waiver on rescheduling charges or a full refund for cancellations.

Meanwhile, Indigo has also cancelled flights to and from Srinagar, Jammu, Amritsar, Leh, Chandigarh, Dharamshala, Bikaner, and Jodhpur for today. It has also advised all passengers to stay updated on their flight status before heading to the airport.

**<><>DIPENDRA/RAHISUDDIEN/1127 HRS**

**TRUMP ON INDIA-PAKISTAN**

US President Donald Trump has reacted to Indian airstrikes hitting terror camps inside Pakistan and PoK. Mr Trump said people knew that something is going to happen. The US President further said that he hopes the tension between the two countries ends soon.

**[BYTE - TRUMP https://x.com/ANI/status/1919874242738585873/video/1]**

Meanwhile, US Secretary of State, Marco Rubio has said, he is closely monitoring the situation between India and Pakistan. In a social media post, Mr Rubio said that the US President will continue to engage both Indian and Pakistani leadership towards a peaceful resolution.

**IPL CRICKET**

In IPL Cricket, Gujarat Titans (GT) registered a four-wicket win via DLS method over Mumbai Indians (MI) in a rain-curtailed last-ball thriller at the Wankhede Stadium last night. With this win, GT jumped to the top of the points table, while MI fell to the fourth spot. After being invited to bat

first, MI made 155 for 8 in stipulated 20 overs. Will Jacks scored highest 53 runs and Suryakumar Yadav also contributed 35 runs. For GT, Sai Kishore bagged 2 wickets. In reply, Gujarat Titans chased down the revised target of 147 in the last ball of the match after two rain interruptions. Skipper Shubman Gill emerged as top-scorer with 43 runs of 46 balls. He was declared Player of the Match. For MI, Trent Boult, Jasprit Bumrah and Ashwani Kumar took two wickets each.

Today, Kolkata Knight Riders will take on Chennai Super Kings at Eden Gardens in Kolkata. The match will begin at 07:30 PM. <<>>

**IAF- EXERCISE**

The Indian Air Force will carry out a two-day mega military exercise in Rajasthan, along the International Border with Pakistan from today. The IAF has termed it a pre- planned routine training exercise that will involve all the frontline fighter jets including Rafale, Sukhoi-30 and Jaguar aircraft. According to a NOTAM or Notice to Airmen issued by the Airport Authority of India, the exercise is scheduled to begin at 3:30 PM today and will continue until 9:30 PM tomorrow, restricting airspace in the affected areas.

<><> Bhupendra/ 0616